# 47.14 శాతం పోలింగ్ నమోదు

## పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు ప్రముఖులు

మారేడ్‌పల్లి/బొల్లారం, కంటోన్మెంట్ నవంబర్ 30: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. కంటోన్మెంట్‌లోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం, మారేడ్‌పల్లి, రెజిమెంటల్ బజార్, పికెట్, రసూల్‌పూరా, తదితర ప్రాంతాల్లో ప్రశాంత వాతవారణంలో పోలింగ్ కొనసాగింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వారు తమ గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 2 గంటల వరకు వేగం పుంజుకుంది. ఉదయం 9 గంటల వరకు శాతం 8.2 నమోదు కాగా, మధ్యాహ్నం 3 గంటల వరకు 37.89 శాతం పోలింగ్ నమోదు కాగా, 5 గంటల వరకు మొత్తంగా 47.14 శాతం పోలింగ్ నమోదు అయింది. ఆయా పార్టీల అభ్యర్థులు పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ...పాలింగ్ సరళిని పరిశీలించారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్..**

మారేడ్‌పల్లి లోని కస్తూర్బా డిగ్రీ కళాశాలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్య నందిత పికెట్‌లోని గాంధీయన్ స్కూల్‌లో తల్లి గీత, సోదరులు నివేధిత, నమ్రతలతో కలిసి అభ్యర్థి లాస్యనందిత తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మోండా డివిజన్ టకార బస్తీలోని ఇస్లామియా స్కూల్‌లో డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో పాటు కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ బాలంరాయ్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



కంటోన్మెంట్‌లోని గీతాంజలి స్కూల్‌లో ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు




ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత



ఓటు హక్కును వినియోగించుకున్న బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్



బాలంరాయ్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్



కంటోన్మెంట్‌లో ఓటు వేయడానికి క్యూ లైన్‌లో నిలబడ్డ మహిళలు



కంటోన్మెంట్ ఐదవ వార్డు కాకాగూడలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూ లైన్‌లో నిలబడిన ఓటర్లు



లాల్ బజార్ ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న బోర్డు మాజీ సభ్యులు భాగ్యశ్రీ శ్యాం కుమార్





మారేడ్‌పల్లిలో వృద్ధులను వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న వలంటీర్లు



బోయిన్‌పల్లిలో తన కూతురుతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి




మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ కాలేజీలో..




కంటోన్మెంట్‌లోని అన్నానగర్‌లో..





మారేడ్‌పల్లిలో ఓటు వేయడానికి వెళ్తున్న వృద్ధులు



మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ కళాశాలలో..



కంటోన్మెంట్‌లో